సంపుటి: 1 | సంచిక: 224 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in మంగళవారం, 14 మార్చి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag



# తెలుగు పాటకు ఆస్కార్ సలామ్

ప్రపంచాన్ని మెప్పించిన తెలుగు పాట

'నాటు నాటు' ఒరిజినల్ సాంగ్‌కు ఆస్కార్

అవార్డు అందుకున్న కీరవాణి, చంద్రబోస్

ఉత్తమ చిత్రంగా ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్ ఎంపిక

ఉత్తమ దర్శకుడు డానియెల్ క్వాన్, డానియెల్ ఫైరనెర్ట్

ఉత్తమ నటుడు బ్రెండన్ ఫ్రాసెర్ (ది వేల్)

ఉత్తమ నటి మిషెల్ యో

కన్నుల పండుగగా సాగిన ఆస్కార్ వేడుక

**లాస్ఏంజిల్స్,మార్చి13 (యదార్థ వాది)** ఆస్కార్ వేదికపై తెలుగు సినిమా సత్తా చాటింది. ప్రపంచ వేదికపై తెలుగు సినీ కీర్తిపతాక రెపరెపలాడిరది. ఇన్నాళ్లకు వారికి భారతీయ సినిమా ప్రతిభ ఏంటో తెలిసింది. దర్శకధీరుడు రాజమౌళి సృష్టించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని నాటునాటు పాట ఆస్కార్ గెల్చుకుంది. సగటు భారతీయుడు గర్వడేలా చేసింది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన క్షణం రానే వచ్చింది. ఒరిజినల్ సాంగ్ కేటగిరిలో నాటు నాటు' పాటను ఆస్కార్ వరించింది. ఈ అవార్డుతో దేశంలోని ప్రముఖులు ఆనందం వ్యక్తం చేశారు. శుభాకాంక్షలు తెలిపారు. చిత్ర బృందాన్ని అభినందించారు. ఎం.ఎమ్ కీరవాణి,

మిగతా 2లో..



# రాష్ట్రంలో బెంగాల్ తరహాలో అరాచకాలు

తెలంగాణ మోడల్ అంటే 3 వేల వైన్ షాపులు.. 60 వేల బెల్టు షాపులా: రేవంత్

అధికారంలోకి రాగానే పంట బీమా పథకం అమలు

బెల్ట్ షాపులకు చేరుతున్న రైతుబంధు డబ్బులు

ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు



**నిజామాబాద్,మార్చి13 (యదార్థవాది)** ఉత్తర తెలంగాణపై ఫోకస్ పెట్టినట్లు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాదయాత్రలో ప్రజల సమస్యలను ప్రస్తావిస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యమని అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందుగానే అభ్యర్థులను ప్రకటిస్తామని తెలిపారు. భట్టి విక్రమార్క చేపట్టిన యాత్ర ఏఐసీసీ కార్యక్రమం.. దానికి తాను కూడా హాజరవుతానని చెప్పారు. బీఆర్ఎస్ 'బీజేపీ వెస్ట్ బెంగాల్ తరహా రాజకీయం చేస్తున్నాయని

మిగతా 2లో..



## దేశం పరువు తీసిన రాహుల్

- ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- రాహుల్ వ్యాఖ్యలపై క్షమాపణలకు రాజ్‌నాథ్ డిమాండ్
- ఉభయ సభల్లో గందరగోళంతో వాయిదా



2లో..

## ఓటుకు డబ్బులు పంచుతున్న మంత్రులు



చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి చంద్రబాబు లేఖ

**అమరావతి,మార్చి13 (యదార్థవాది)** ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలపై చర్య తీసుకోవాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కోరారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘానికి చంద్రబాబు నాయుడు లేఖ రాశారు. ఎన్నికల్లో పలు అక్రమాలను, ఉల్లంఘనలకు వివరించి తక్షణ చర్యలు కోరుతూ లేఖ రాశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వైసీపీ తీవ్రంగా ఉల్లంఘించడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం

మిగతా 2లో..

## కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

- ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- కాళేశ్వరం అవినీతిపై నేడు ఢిల్లీలో షర్మిల ర్యాలీ

**హైదరాబాద్,మార్చి13 (యదార్థవాది)** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిందని, దీనిపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేయాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల డిమాండ్ చేశారు. 2జీ స్పెక్ట్రమ్, కోల్ స్కాం కంటే కాళేశ్వరం నిర్మాణం పెద్ద స్కామ్ అని ఆరోపించారు. కాళేశ్వరంపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. 14వ తేదీ మంగళవారం ఉదయం ఢల్లీలోని జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకూ ర్యాలీగా వెళ్లాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ

మిగతా 2లో..



## ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సీబీఐకి చుక్కెదురు



జూలై 31 వరకు స్టే విధించిన సుప్రీం కోర్టు

**న్యూఢల్లీ,మార్చి13(యదార్థవాది):** ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సీబీఐకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. సీబీఐ విచారణపై సుప్రీంకోర్టు స్టేటస్ కో విధించింది. తదుపరి విచారణ తేదీ వరకు స్టేటస్‌కో కొనసాగు తుందని జస్టిస్ సంజీవ్ కన్నా, జస్టిస్ సుందరేశ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఎలాంటి పేపర్లు, డాక్యుమెంట్స్ సీబీఐకి ఇవ్వొద్దని ఉన్నతన్యాయస్థానం తెలిపింది. ఇప్పుడు విచారణ కొనసాగించ వద్దని... చాలా స్పష్టంగా తెలియజేస్తున్నట్లు పేర్కొంది. విషయం తమ వద్ద ఉన్నప్పుడు విచారణ కొనసాగించవద్దన్న సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. లేకుంటే తాము

మిగతా 2లో..

## బండి సంజయ్‌కు మహిళా కమిషన్ నోటీసులు

15న వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశం



**హైదరాబాద్ మార్చి13 (యదార్థవాది)** బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ కు రాష్ట్ర మహిళా కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 15న వ్యక్తి గతంగా హాజరు కావా లంటూ ఆదేశించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై చేసిన వ్యాఖ్యలను సుమోటోగా తీసుకున్న కమిషన్ వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. ఇదే ఘటనపై బీఆర్ ఎస్ నేతలు, మహిళా కార్పొరేటర్లు బండి సంజయ్ కు

మిగతా 2లో..

## రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

అధికారులతో మంత్రి సమీక్ష



హైదరాబాద్,మార్చి13 (యదార్థవాది) ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించారు. మార్చి 15వ తేదీ నుంచి ప్రారంభం అవుతున్న ఎగ్జామ్స్ పై ఆయా జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ

మిగతా 2లో..

డివిజన్ లోని కుమ్మరి బస్తీలో కుమ్మరి బట్టి (అము) వద్ద కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వామి వివేకానంద యువసేన అధ్యక్షుడు న్యాయవాది దేవరుప్పుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బస్తీ ప్రజలు స్థానికులతో కలిసి కుమ్మరి మొల్ల చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కవియిత్రికుమ్మరి మొల్ల గురించి భావితరాలకు తెలియజేయడం, మన జన్మ హక్కు అని పేర్కొన్నారు. సంస్కృత రామాయణాన్ని తెలుగులో అనువదించిన కవియిత్రి మొల్ల జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు రాజు, లక్ష్మమ్మ, మల్లమ్మ, లోకేశ్, సూరజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన వంటేరు



**మనోహరాబాద్, మార్చి 13 (యదార్థవాది) :** మెదక్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ హేమలత, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డితో కలిసి మనోహరాబాద్ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో దేశంలోనే అగ్రగామిగా ఉందని అన్నారు. మనోహరబాద్ లోనీ జెడ్పీ చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో ముగ్గురు లబ్ధిదారులకు సీఎం. రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కృష్ణమూర్తి, ఎంపీపీ. పురం నవనీత రవి ఎంపిడిఓ యాదగిరి రెడ్డి, పాక్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి ఎంపీటీసీ. లత వెంకట్ గౌడ్ ఎస్సై సర్పంచ్ లు మహిపాల్ రెడ్డి, నత్తి మల్లేష్, బిక్షపతి భగవాన్ రెడ్డి, చంద్ర శేఖర్, ఆత్మ కమిటీ డైరెక్టర్ బిక్షపతి, సుధాకర్, బండి నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై కళాజాత



**గార్ల, మార్చి 13 (యదార్థవాది) :** గార్ల మండల కేంద్రంలోని స్థానిక నెహ్రూ సెంటర్ కూడలిలో సోమవారం తెలంగాణ సంస్కృతి సారధి కళా జాత బృందం ఆధ్వర్యంలో పాటల ద్వారా ఎండాకాలంలో వడదెబ్బ నుంచి ఎలా విముక్తి పొందాలి. పరిసరాల పరిశుభ్రత గ్రామంలో పచ్చదనం పరిశుభ్రత తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి రైతుబంధు వివిధ పథకాలపై దేశెట్టి ప్రవీణ్ కళాజాత బృందంచే పాటల ద్వారా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరా బన్సిలాల్ కార్యదర్శి కుమారస్వామి కళాజాత బృందం సభ్యులు కొమర వెంకన్న మిమిక్రీ సురేష్ అనిల్ జిన్నా భరత్ దప్పు శ్రీను కవిత అశ్విని సంధ్య సింధు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన ఎన్నికలను నిలిపివేయాలి

### ఎండోమెంట్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నేతలు



**బాగ్ అంబర్ పేట్, మార్చ్ 13 (యదార్థవాది) :** త్వరలో జరగబోయే అంబర్ పేట దేవస్థాన సేవాసమితి ఎన్నికలు నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేయాలని సీనియర్ టిఆర్ఎస్ నాయకులు అబ్బగాని జీవన్ గౌడ్, జనార్ధన్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ అంబర్ పేట నియోజకవర్గ ఇన్ చార్జి ఎడ్ల సుధాకర్ రెడ్డి లెటర్ ప్యాడ్ పై వారు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణికి సోమవారం వినతి పత్రం సమర్పించారు. అంబర్ పేట మహంకాళి అమ్మవారి దేవాలయం, దేవస్థాన సేవాసమితి దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్నాయని వారు పేర్కొన్నారు. కాబట్టి ఈనెల 26 వ తేదీన దేవస్థాన సేవాసమితికి1 జరగబోయే ఎన్నికలు చెల్లవని, దీంట్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ జోక్యం చేసుకొని ఎన్నికలను వెంటనే నిలిపివేయాలని వారు కోరారు.

## కార్పొరేట్ గా ప్రభుత్వ పాఠశాలలు

### జిల్లా కలెక్టర్ డా.శరత్



**సంగారెడ్డి, మార్చి 13 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చి దిద్దుటకు 210 కోట్లు ఖర్చు చేసి అన్ని సదుపాయాలు కల్పించిందని అన్నారు. సోమవారం పోతీరెడ్డి పల్లి పి ఎస్ ఆర్ గార్డెన్ లో సర్వ శిక్ష అభియాన్ ద్వార నెల రోజుల పాటు విద్యార్థిని విద్యార్థులకు కరాటే శిక్షణ నిచ్చారు. ఈ కార్యక్రమం పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కరాటే విద్యఆత్మరక్షణకు ఎంతగానో ఉపోగపడుతోందని అన్నారు. గురువులు నేర్పినశిక్షణవారినిత్యా జీవితం అలవాటు చేసుకోవాలని సూచించారు. నెల రోజుల పాటు కరాటే శిక్షణ కాగానే మరువరాదని అన్నారు. రక్షణ విద్యతో పాటు 10వ తరగతిలో అందరు కష్టపడి చదివి మంచి మెరిట్ నుఅందరుసాధించాలి. చదువులతోఅన్నిరంగాలనుజయించా గలుగు తారని తెలిపారు. అనంతరం పి ఎమ్ కే ఫౌండేషన్ విద్యార్థుల ఆరోగ్య రక్షణకోసం,వారిలోనైపుణ్యతబయటకుతీసుకరావడనికికృషి చేస్తుందని అన్నారు. ఉదయించే సూర్యుడిని ప్రతి విద్యార్థి చూడాలని మెలుకువ జమున లేచి ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కరాటేరక్షణకోసం ఆరోగ్యం కోసం ఉపయోగ పడుతుందని తెలిపారు. రాష్ట ముఖ్యమంత్రి కేసీఆర్ దూరపు దృష్టి వల్లే ప్రభుత్వ పాఠశాల లు అనేక సదుపాయాలు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ఉష విశ్వనాథం,బి అర్ ఎస్ పార్టీ నాయకులు భీరయ్య యాదవ్ మోహన్ ప్రేమనంధం తదితరులు పాల్గొన్నారు.

కొమరం లక్ష్మణ్ రావు రాజకీయ అరంగేటం కాంగ్రెస్ పార్టీ నుండి సిద్ధమవుతున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పోడు భూములకు పట్టాలిచ్చి ఆదివాసీలకు ఆకలి తీర్చి కాంగ్రెస్ నాయకత్వంలోనే పోడు భూముల పట్టాలు వస్తాయని పినపాక నియోజకవర్గం ప్రజల అభివృద్ధి కోసం చట్టసభల్లో అడుగుపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. కొమరం లక్ష్మణ్ రావు ఈ మేరకు పినపాక నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల అండదండలతో, ఆర్థిక బలంతో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే పినపాక ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కొమరం లక్ష్మణ్ రావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం సుద్దరేవు గ్రామంలో ఆదివాసి బిడ్డగా ఉన్నత చదువులు చదివి వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి గుండాల, ప్రస్తుతం గుండాల ఆళ్లపల్లి మండలాల్లో కొట్టిన పిండిగా తిరుగులేని పరిచయాలతో ఆదివాసి, ఆదివాసేతరప్రజల్లో మంచి స్నేహభావం ఉన్న వ్యక్తి, వ్యవసాయ శాఖలో విస్తరణ అధికారిగా సేవలు అందిస్తూ మరోవైపు స్వచ్ఛంద సంస్థల ద్వారా మణుగూరు పినపాక, కరకగూడెం బూర్గంపాడు, మండలాల్లో ప్రజలకు సుపరిచితుడుగా, మచ్చలేని అధికారిగా ప్రజల హృదయాల్లో నిలిచిన ఏకైక వ్యక్తి కొమరం లక్ష్మణ్ రావు. కొమరం అనే



పేరు ఒక అంబాసిడర్గా బ్రాండ్గా పినపాక నియోజకవర్గ స్థాయిలోనూ అందరికీ తెలిసిందే. పినపాక నియోజకవర్గం పరిధిలో అన్ని మండలాల్లో కేవలం కొమరం అనే ఇంటి పేరు గల కుటుంబాల్లో ఓటు బ్యాంకు సుమారు 20 వేల పైచిలుకు ఉంటాయి అది నాకు విజయ అవకాశాలు

ప్రస్తుతం, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కొమరం లక్ష్మణ్ రావు కొనసాగుతున్నాడు, అన్ని రాష్ట్రాల ఏ ఐ సి సి కమిటీ సభ్యులతో కొమరం లక్ష్మణ్ రావుకు అత్యంత సత్సం బంధాలు కలిగి ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో సత్సంబంధాలు, ప్రజల ఆశీస్సులతో పొదెం వీరయ్య ప్రోత్సాహంతో కొమరం లక్ష్మణ్ రావు ముందుకు పోతున్నారు. అతి త్వరలో తన ఉద్యోగానికి స్వచ్ఛంద పదవి విరమణ చేసి, రాజకీయాల్లోకి రంగం సిద్ధం సిద్ధం చేసుకుంటున్నారు. పాత బూర్గంపాడు నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో ఆదివాసీల రక్తం తాగుతున్న ఆదివాసి ఎమ్మెల్యేలు కనీసం మాట్లాడటం లేదు ప్రశ్నించడం లేదు అనేది సూక్ష్మస్థాయిలో చర్చ జరిగినట్టు వినికిడి. భవిష్యత్తులో తెలంగాణ ఆదివాసి మనగల కాపాడాలి అంటే కొమరం లాంటి నిజాయితీగల అధికారిని పినపాక పీఠంపై కూర్చో పెట్టాలి అని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికి టిక్కటిస్తుందోనని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో ఒక యుద్ధ క్షేత్రంగా నిలవబోతుంది.

## పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



**డోర్నకల్, మార్చి 13 (యదార్థవాది)** నిత్యం గ్రామంలో పారిశుద్ధం చేస్తూ కరోనా టైం లో ప్రాణం కూడా లెక్క చేయకుండా ఎంతో సేవ చేసి బొడ్రాయి మహోత్సవంలో బంధుమిత్రులు గ్రామస్తులు వదిన వ్యర్థ లను శుభ్రం చేసిన పారిశుద్ధ కార్మికులను సన్మానించిన రేగండ్ల సతీష్ రెడ్డి, సోమవారం మండలంలోని గొల్లచర్ల గ్రామంలో బొడ్రాయి మహోత్సవ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రేగళ్ల సతీష్ రెడ్డి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది వీరన్న, నాగయ్య, రమేష్లకు పూలమాలతో సత్కరించి దుస్తులను అందచేశారు. ఈ సందర్భంగా రేగళ్ళ సతీష్ రెడ్డి, మాట్లాడుతూ బొడ్రాయి మహోత్సవ కార్యక్రమంలో గ్రామ పారిశుద్ధ్య సేవలు మరువలేమి అని వారి సేవతో గ్రామంలో ఎలాంటి దుర్వాసన లేకుండా ఎప్పటికప్పుడు గ్రామాన్ని క్లీన్ చేశారని అన్నారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చే రెడ్డి సమ్మిరెడ్డి, గొర్ల సత్తిరెడ్డి, కళ్ళెపు సతీష్ కుమార్ గౌడ్, చే రెడ్డి బిక్షం రెడ్డి, నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం

### ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హాజరు



**డోర్నకల్, మార్చి 13 (యదార్థవాది)** మున్సిపల్ కార్యాలయ సమావేశపు మందిరంలో ప్రత్యేక బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రెడ్యానాయక్,అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ బడ్జెట్ అంశాలపై చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ వీరన్న మాట్లాడుతూ డోర్నకల్ పట్టణ అభివృద్ధికి అందరూ మరింత సహాయ సహకారాలు అందించాలన్నారు. ఇప్పటికే గతం కంటే మున్సిపాలిటీని అభివృద్ధి చేశామన్నారు. మున్సిపాలిటీ పన్నులను చెల్లించడంలో కౌన్సిలర్లు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నివారణ సాధ్యమే డాక్టర్ సంపత్ కుమార్



**తాండూరు, మార్చి 13 (యదార్థవాది) :** క్యాన్సర్ వ్యాధి ప్రాణాంతకమైన కానీ ముందస్తుగా వ్యాధిని గుర్తించినట్లయితే వైద్యం చేయడం సులభతరం అవుతుందని డాక్టర్ సంపత్ కుమార్ వెల్లడించారు. తాండూరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో కల్వ సుధాకర్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు. సంబంధిత వైద్య నిపుణులు ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని తు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధికి ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకోవడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు.

# తిరుపతిలో రీపోలింగ్ జరపాలి

### అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల వినూత్న నిరసన



**తిరుపతి, మార్చి 13 (యదార్థవాది) :** తిరుపతిలో రీపోలింగ్ నిర్వహించాలంటూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం అంబేద్కర్ విగ్రహం వద్ద కళ్లకు గంతలు కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. సోమవారం జరిగిన ఎంఎల్సి ఎన్నిక అప్రజాస్వామికంగా జరిగిందని మండిపడ్డారు. ఖబడ్దార్ వైసిపి గూండాల్లారా సిగ్గు సిగ్గు ఆరో తరగతి చదివిన వారితో ఓటు వేయించుకోవడం అంటూ నినదించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వి.నాగరాజు, పి.మురళి మాట్లాడుతూ తిరుపతిలో దొంగ ఓట్లు వేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు. అధికార పార్టీ నాయకులు అప్రజాస్వామికంగా వ్యవహరించారని, దౌర్జన్యం పరాకాష్టకు చేరిందని తెలిపారు. తిరుపతి నగరంలో రీ పోలింగ్ నిర్వహించాలని డిమాండ్చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, సిపిఐ రాష్ట్ర నాయకులు ఎ.రామానాయుడు మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్కు తాము ముందే తెలియజేశామని, స్థానిక పోలీసులను తిరుపతిలో డ్యూటీ వేయవద్దని చెప్పినా పట్టించుకోలేదన్నారు. అధికార పార్టీకి కొమ్ముగాసేలా పోలీసుల తీరు ఉందన్నారు. చంద్రగిరి ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, ఎంఎల్సి అభ్యర్థి శ్యాంప్రసాద్రెడ్డి, డిప్యూటీ మేయర్ అభినయ్రెడ్డిలు బూత్ల లోపలికి దొంగ ఓటర్లను తీసుకెళ్లి రిగ్గింగ్కు పాల్పడ్డారన్నారు. ఎన్నికల కమిషనర్ వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు. ఎన్నికల కమిషనర్ జోక్యం చేసుకుని తిరుపతిలో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డిని కలిసి సోమవారం జరిగిన ఎన్నికల ఘటనలను వివరిస్తూ రీ పోలింగ్ జరపాలని వినతిపత్రం సమర్పించారు. ఎంఎల్సి ఎన్నికల్లో పట్టభద్రులు ఓటు వేయాల్సింది పోయి చదువులేని వారిని, డిగ్రీ పూర్తి చేయనివారిని ఓటర్లుగా తీసుకొచ్చి వైసిపి దొంగ ఓట్లు వేయించిందని విమర్శించారు. పోలీసులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోందన్నారు. ఈ ధర్నాలో సిపిఎం నాయకులు టి.సుబ్రమణ్యం, జయచంద్ర, ఆర్.లక్ష్మి, సాయిలక్ష్మి, జిబిఎస్ మణ్యం, నరేంద్ర, సిపిఐ నాయకులు చిన్నం పెంచలయ్య, విశ్వనాథ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిజెపి నేతలు



సిరోల్, మార్చి 13 (యదార్థవాది) రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లూనావత్ బాలు నాయక్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలో త్ నెహ్రూ నాయక్ నాయకత్వంలో కాంగ్రెస్ లో చేరిక సోమవారం మండలంలోని గోపాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఆతియా తండాలో చిన్న గూడూరు మండల బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు లూనావత్ బాలు నాయక్ నెహ్రూ నాయకత్వంలో మాచర్ల వెంకన్న ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన బుద్ధి చెప్తారని, రాష్ట్రంలో కేంద్రంలో రాక్షస పాలన నడుస్తుందని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా సామాన్య మధ్యతరగతి ప్రజలకు భారంపడే విధంగా నిత్యవసర సరుకులు గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచారని, రైతు రుణమాఫీ అని ఇప్పటివరకు ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేయలేదని వచ్చే ఎన్నికలలో ఓటు ద్వారా తగిన బుద్ధి బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెప్తారని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటామని బిజెపి పార్టీ నుండి పలువురు చేరడం సంతోషకరమని రాబోవు రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు,

# గుంతల మయంగా అంతరాష్ట్ర రహదారి

### ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు



**చింతూరు, మార్చి 13 (యదార్థవాది)** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలోని ఎర్రంపేట గ్రామం నుండి ఒరిస్సా గ్రామానికి వెళ్లే అంతర్రాష్ట్ర రహదారి పై ఏర్పడిన గోతులు నూతులను కల్పిస్తున్నాయి. నిత్యం ఒరిస్సా నుండి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉన్న అంతర్రాష్ట్ర రహదారి గత సంవత్సర కాలం నుండి రోడ్డుపై పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎవరు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం విచారకరం. ఏదైనా ఘోరం జరిగితేనే కానీ ఈ ప్రమాద భరిత గోతులు పూడ్చే అవకాశం ఉండదేమోనని వాహన చోదకులు వాపోతున్నారు. నిత్యం భారీ వాహనాలు ఆర్టీసీ బస్సులు తదితర వాహనాలు తిరిగాడే ఈ రహదారి మలుపు వద్ద ఏర్పడిన ఈ గోతులను పూడ్చి మరమ్మత్తులు చేయాలని గతంలో అనేకసార్లు ప్రభుత్వ అధికారులకు తెలిపారు. అయినా కానీ ఎవరు పట్టించుకోక పోవడంతో రోడ్డుపై గోతులు మరి లోతుగా మారి ప్రమాదాలకు నీలయాలుగా మారినాయి. చింతూరు డివిజన్ కేంద్రంలోనె రహదారులు ఎంత ఘోరంగా ఉన్నాయంటే ఇక మారుమూల పల్లెలో పరిస్థితి మరింత దయనీయంగా ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. ఐటీడీఏ. ఆర్టీవో వంటి ఉన్నతాధికారులు. చింతూరు మండల కేంద్రంలో ఉన్న కానీ ఇటువంటి రోడ్ల పరిస్థితి పై పలువురు ఆక్షేపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారిపై ఏర్పడిన గోతులను మరమ్మతులు చేసి రవాణాకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణ మదర్ థెరిస్సా కవిత

### భారత క్రిస్టియన్ కౌన్సిల్ తరపున బిషప్ భాస్కర్ ముల్కల



**సికింద్రాబాద్, మార్చి 13 (యదార్థవాది):** కులమతాలకు అతీతంగా పేద ప్రజలకు, అనాథలకు, వృద్ధులకు, వితంతువులు వికలాంగులు అభాగ్యులందరిని ఆదరిస్తూ, కొన్ని వందల సేవా సంస్థలుకు ఉదారంగా, నిస్వార్థంగా సహాయ సహకారాలు అందిస్తున్న కల్వకుంట్ల కవితకి తెలంగాణ క్రైస్తవ సమాజం, భారత క్రిస్టియన్ కౌన్సిల్ తరపున బిషప్ భాస్కర్ ముల్కల జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం సాయంత్రం సికింద్రాబాద్ మదర్ థెరిస్సా విగ్రహం వద్ద తన బృందంతో పేదలకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కవిత ముఖ్యమంత్రి కూతురు అయినప్పటికీ తన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని హిందూ ముస్లిం సంస్థలతో పాటు కొన్ని క్రిస్టియన్ అనాథ ఆశ్రయాలకు తను రహస్యంగా చేదోడు వాదోడుగా నిలుస్తూ తనలోని మానవత్వాన్ని చాటుకున్న కవిత మరో తెలంగాణ మదర్ థెరిస్సా గా తెలంగాణ క్రైస్తవ సమాజం తమ గుండెల్లో నిలుపుకుంటారు, అలాంటి కవిత దేవుడు నిండు నూరేళ్ళు ఆయుష్షు ఇచ్చి దీవించాలని భారత క్రిస్టియన్ కౌన్సిల్ తరపున పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించామని తెలిపారు.



**ఉప్పల్, మార్చి 13 (యదార్థవాది)** కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డి గెలుపుకోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రచారం చేశారు. సోమవారం ఉప్పల్, రామంతాపూర్ ప్రాంతాలలో పరమేశ్వర్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఉపాధ్యాయులను కలిశారు. పోలింగ్ కేంద్ర పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేంద్రాలలో ఎంపీఆర్, ప్రచారం చేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిది తౌఫిక్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ,ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్, బ్లాక్ ఎస్.సి.సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ ,సందీప్ కిషోర్, కోటేష్ ధర్మేందర్ నాయక్ శివకాంత్, యోగి విశాల్, పాలడుగు లక్ష్మణ్, వసు, షబ్బీర్, శంకర్, భానుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలుగా.. జీతాలు లేని పంచాయతీ కార్మికులు

### జీతాలు లేక పంచాయతీ కార్మికుల అవస్థలు



**పెద్ద శంకరంపేట, మార్చి 13 (యదార్థవాది)** నాలుగు నెలలుగా జీతాలు లేక పంచాయతీ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. మనం మేల్కొనక ముందే వీధులు, మురికి కాల్వలు శుభ్రం చేసే గ్రామపంచాయతీ పారిశుధ్యకా ర్మికులు తక్కువ వేతనంతో పని చేస్తూ నానా అవస్థలు పడుతున్నారు.పెద్ద శంకరంపేట నుండి మెదక్ కలెక్టరేట్ కు బయలుదేరిన గ్రామపంచాయతీల కార్మికులు. గత ఐదు ఆరు నెలల నుండి సరిగ్గా జీతాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నామని పారిశుధ్య కార్మికులు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని కాంటాక్ట్ పద్ధతి తీసివేసి రెగ్యులర్ చేయాలని అలాగే అందరికీ జీతాలు ప్రతి నెల వచ్చేలా చూడాలని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా కష్టాలను పట్టించుకోని మాకు ప్రతి నెల జీతాలు వచ్చేలా చూడాలని కోరారు. పెద్ద శంకరంపేట పంచాయతీ కార్మికులతో పాటు చుట్టూ ప్రక్కల ఉన్న అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గం సభ్యులు బసవరాజు మల్లేశం నర్సక్క, పంచాయతీ కార్మికులు బుగ్గల రాములు, సంగయ్య ,భూమయ్య, గ్రామాల పంచాయతీ కార్మికులు అందరూ కూడా పాల్గొన్నారు.

## లేగ దూడల యజమానికి లక్ష సాయం



**రాజేంద్రనగర్, మార్చి 13 (యదార్థవాది) :** కుక్కల దాడిలో చనిపోయిన లేగ దూడల యజమాని రైతు నిమ్మల శేఖర్ కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్. వివారాలోకి వెళితే విధి కుక్కల దాడిలో శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ రైతు తన లేగ దూడలను కోల్పోయిన విషయం తెలుసుకున్న బుక్క వేణుగోపాల్ రైతును పరామర్శించి రైతు కుటుంబానికి ఒక లక్ష రూపాయలను చెక్కును అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ విధి కుక్కల స్వైరవిహారంతో తెలంగాణ బిడ్డల ప్రాణాలు కోల్పోతుంటే అధికార పార్టీ నేతలు అధికారులు మాత్రం ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల నియంత్రణపై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. రైతు లేగ దూడలను కోల్పోవడం చాల బాధాకరమని రాష్ట్ర ప్రభుత్వం ఈ విధి కుక్కల సమస్యలను సుమోటోగా తీసుకోని వాటి కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్, మార్చి 13 (యదార్థవాది) :** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్తీలో అత్తాపూర్ కుమ్మరి సొసైటీ ఆధ్వర్యంలో కవయిత్రి ఆకునూరి మొల్లమాంబ జయంతి వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం సభ్యులు మాట్లాడుతూ 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయల కాలంలో తొలి తెలుగు కవయిత్రిగా మొల్లమాంబ గుర్తింపు పొందిందని అన్నారు. వాల్మీకి రచించినటువంటి రామాయణాన్ని తెలుగులో కేవలం 5 రోజులలో అనువదించినటువంటి మహా ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. ఆమె అనువదించిన రామాయణం సరళమైన శైలిలో రమణీయంగా ఉందని అన్నారు.1500 సంవత్సరం మార్చి 13న నెల్లూరు జిల్లా గోపవరం గ్రామంలో కేశనకు జన్మించిందని ఈమె రామ భక్తురాలని పేర్కొన్నారు. రచనలే కాకుండా ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ ప్రత్యక్షమై పోరాటాలు సాగించేదని నేనున్నానని అణగారిన కులాలకు ధైర్యం నింపేదని వారు అన్నారు. మహిళలు మొల్లమాంబను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు యాదయ్య లక్ష్మి నారాయణ శంకర్ కృష్ణ సతీష్ రవి రమేష్ అనిల్ అవినాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తీసుకోవాలని అన్నారు.జిల్లాలో 3 ఏప్రిల్ నుండి 13 ఏప్రిల్ 2023 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి పరీక్షలకు 8,760 బాలురు,8,113 బాలికలు మొత్తం 16,873 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు,వీటి నిర్వహణకు 103 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని, విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని ఆయన సూచించారు.ప్రతి పరీక్షా కేంద్రంలో అవసరమైన మౌళిక వసతులు ఏర్పాట్లు చేయాలని, వేసవి దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని,ప్రతి కేంద్రం వద్ద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని,ఓ.అర్.ఎస్.ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశ్నపత్రాలను నిల్వచేయుటకు పోలీస్ స్టేషన్లలో తగిన ఏర్పాట్లు చేయాలని, పటిష్ట బందోబస్తు చేపట్టాలని ఆయన అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రంలోకి అనుమతి లేదని

ఆయన అన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి పరీక్ష జరుగుతున్న తీరుపై నిఘా వుంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలని ఆయన అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద మంచి నీరు, ఫ్యాన్లు, లైట్లు సరిఅయిన విధంగా వుండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ సజావుగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా రూట్ల వారిగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్,జిల్లా విద్యాధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డా.బి. మాలతి,జిల్లా రవాణాధికారి కిషన్ రావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పాలత,ఎస్బి ఏసీపీ ప్రసన్నకుమార్, ఖమ్మం మునిసిపల్ అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, జెడ్పి డిప్యూటీ సిఇఓ చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు రమాదేవి, అనిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీని విడుదల చేయాలి

### ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని

**చిలకలూరిపేట, మార్చి 13 (యదార్థవాది)** మెగా డీఎస్సీ విడుదల చేసి ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ తోలేటి శివశంకర్ కు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ షేక్ సుభాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎన్నికల హామీగా మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేస్తానని చెప్పడం జరిగిందని, అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని అన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో ఎంతో కష్టపడి బీఈడీ,డీఈడిలు చదివి వేలకు వేలు ఫీజులు కడుతూ కోచింగ్ సెంటర్లలో కోచింగ్‌లో తీసుకుంటున్న నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. చదువుకున్న ఉద్యోగం లేకపోవడంతో పెద్ద వయసులో ఉన్న తల్లిదండ్రులకు భారమవుతున్నామనే ఆలోచనతో నిరుద్యోగులు



మానసికంగా కృంగిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి మెగా డీఎస్సీ విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నరసరావుపేట ఏరియా కార్యదర్శి గుండాల శ్రీహర్ష పాల్గొన్నారు..

# వైరల్ జ్వరాలపై సర్పంచ్ సమీక్ష

### జాగ్రత్తలు తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం

**చింతూరు, మార్చి 13 (యదార్థవాది)** సీతారామరాజు జిల్లా చింతూరు మండలం కుమ్మురు గ్రామ సచివాలయంలో జాగ్రత్తలు తీసుకుందాం ఆరోగ్యంగా ఉందాం అనే కార్యక్రమంలో భాగంగా కుమ్మురు సర్పంచ్ ముచ్చిక నాగార్జున ఆధ్వర్యంలో వైరల్ జ్వరాలకు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. సిబ్బంది ప్రతిఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలి దగ్గు జలుబు గొంతు నొప్పి ఆయాసం వాంతులు, తుమ్ములు ఇతర లక్షణాలు గుర్తించాలన్నారు. తీసుకోవలసిన జాగ్రత్తలు హ్యాండ్ వాష్ చేయడం జనాభా ఎక్కువ ఉన్నచోట మాస్క్ ధరించడం జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని అవసరమైతే మీతో పాటు తను కూడా సర్వేలో పాల్గొంటానని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సచివాలయ ఇంచార్జ్ సెక్రెటరీ రఘుబాబు.వి ఆర్ ఒరామకృష్ణ. వాలంటరీస్ వినోద్ ,రాంబాబు,



శోభన,జయలక్ష్మీ, మణి,రాజమ్మ,బాబురావు,ఆశ వర్కర్స్ దేవి.ముత్తమ్మ, జోగమ్మ,లక్ష్మి, దుర్గ, అంగన్వాడి టీచర్స్ స్వరూప, లక్ష్మి, బయమ్మా, సావిత్రి, అరుణ కుమారి సచివాలయ సిబ్బంది.ఎ యన్ యం పద్మ, డిజిటల్ అసిస్టెంట్ సురేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటరాజు,వెటర్నరీ చరణ్, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మణ్. మహిళా పోలీస్ ఇంచార్జ్ సంగీత,కవిత తదితరులు పాల్గొన్నారు.

### అజ్మీర్ దర్గాలో..

# కవిత కోసం హెూం మంత్రి ప్రార్థనలు

### అజ్మీర్ దర్గాలో తెలంగాణ వాసులకు వసతి సదుపాయాల పై సమీక్ష

**హైదరాబాద్, మార్చి 13 (యదార్థవాది)** రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్ దర్గాలో ఎమ్మెల్సీ కె. కవిత పుట్టిన రోజు పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర క్షేత్రమైన అజ్మీర్ దర్గాకు సోమవారం చేరుకున్న హెూం మంత్రి దర్గా పెద్దలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమ్ మంత్రి మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు సందర్భంగా పవిత్ర అజ్మీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసామని తెలిపారు. గతంలో పార్లమెంట్ సభ్యురాలుగా, ప్రస్తుతం శాసనమండలి సభ్యురాలిగా ఉన్న ఆమెను బిజెపి ప్రభుత్వం రాజకీయంగా ఎదుర్కోలేక, కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని కేంద్ర ఏజెన్సీలను వినియోగించి ఇబ్బందులు పెడుతోందని హెూం మంత్రి అన్నారు. ఈ పరిస్థితులను కవిత ధైర్యంగా ఎదుర్కొంటున్నారని.. ఈ సందర్భంగా అజ్మీర్ దర్గాలో ప్రార్థనలు చేసినట్టు ఆయన తెలియజేశారు. బిఆర్ఎస్ నాయకులు షరీఫ్‌ఉద్దీన్, పూరా?న్ అలీ తదతరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అజ్మీర్ దర్గాలో వసతి సదుపాయం అజ్మీర్ దర్గాను సందర్శించే తెలంగాణ వాసుల కోసం వసతి సదుపాయం కల్పించే విషయమై, స్థానిక అధికారులతో రాష్ట్ర హెూం మంత్రి మహ్మద్ మహమూద్ అలీ సోమవారం సమీక్షించారు. రాజస్థాన్ మైనార్టీ శాఖ మంత్రి సలెహా మహమ్మద్, కలెక్టర్ అన్షిదీప్, అభివృద్ధి విభాగపు అధికారి అక్షయ్ గోదార తదితర అధికారులతో కలిసి వసతి



సదుపాయానికి అవసరమైన నిధుల గురించి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు దాదాపు 2.40కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించిందని హెూమ్ మంత్రి సందర్భంగా అధికారులకు తెలియజేశారు. వసతి సదుపాయానికి అవసరమైన భూమి కొనుగోలు, రిజిస్ట్రేషన్‌ల నిమిత్తం ఈ నిధులను వెచ్చించి త్వరితగతిన పనులు చేపట్టాల్సి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అజ్మీర్ దర్గా తో పాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాశీ , కేరళ రాష్ట్రంలోని శబరిమలై వంటి పుణ్యక్షేత్రాల్లోనూ తెలంగాణ భక్తుల కోసం వసతి సదుపాయాలను నిర్మిస్తుందని హెూం మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

# ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**నారాయణపేట, మార్చి 13 (యదార్థవాది)** ఎమ్మెల్సీ ఎన్నికలు నారాయణపేట జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మయంక్ మిత్తల్ వెల్లడించారు. జిల్లాలోని 664 మంది ఉపాధ్యాయ ఓటర్లకు 05 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు 618 మంది ఓటర్లు 93.92 శాతం పోలింగ్ జరిగినట్లు తెలియజేసారు. ఇందులో పురుషులు 392 మంది తమ ఓటు హక్కు వినియోగించుకోగా 226 మంది మహిళ ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. అత్యధికంగా కోస్గి పోలింగ్ కేంద్రంలో 97.67ఓటు శాతం నమోదు కాగా అత్యల్పంగా మరికల్ పోలింగ్ స్టేషన్లో 88.68 శాతం నమోదు అయింది. ఉదయాన్నే సి.సి కెమెరాల ద్వారా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు సకాలంలో సజావుగా ప్రారంభం అయ్యాయా లేదా అని పరిశీలించి న అదనపు కలెక్టర్ అనంతరం జిల్లా



లోని పోలింగ్ కేంద్రలలో పర్యటించి ఓటింగ్ ప్రక్రియ, ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఏమైనా ఛాలెంజింగ్ ఓట్లు నమోదు అయ్యాయా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తి అయినందున బ్యాలెట్ బాక్సులను ఎస్కార్ట్ సహాయంతో హైదరాబాద్‌లోని రిసెప్షన్ సెంటరుకు భద్రంగా చేరవేసేందుకు పకడ్బందీగా ప్రణాళికలు చేసి తగు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.



**రామంతపూర్, మార్చి 13 (యదార్థవాది) :** ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో రామంతపూర్ డివిజన్ సాబెర కాలనీ వాసులు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారి కాలనీలో చెత్త, వ్యర్థాలు, తొలగించాలని డంపింగ్ యార్డులో చెత్తాచెదారం నిల్వ ఉండడం వల్ల పాములు స్థావరం ఏర్పరచుకొని ఇళ్లల్లోకి ప్రవేశించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అందుకు గాను ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాబెర కాలనీ వాసులు ఎండి జాంగిర్, అఫ్రోజ్, ఫరూక్, అశ్వక్ గౌస్, నంది కంటి శివ, సూరం శంకర్, శివ కుమార్, జయకృష్ణ, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ



**శంకర్ పల్లి, మార్చి 13 (యదార్థవాది)** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం నిరుపేదలకు ఎంతో మేలు చేస్తుందని శంకర్పల్లి ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం శంకర్పల్లి మండలం గాజుల గూడ గ్రామంలో శంకర్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వెలుగు పథకానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించడంతో నిరుపేదలందరూ ఈ కంటి వెలుగు పథకంలో కంటి పరీక్షలు,మందులు కంటి ఆపరేషన్ లో నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,గ్రామ కార్యదర్శి, ఆశ వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప దేవాలయంలో జడ్పీ చైర్మన్ పూజలు



**శంకర్ పల్లి, మార్చి 13 (యదార్థవాది)** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ అనిత అన్నారు.సోమవారం శంకర్పల్లి మండలం మీర్జాగూడ మిర్జాగూడ సర్పంచ్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంద్ర రెడ్డి నగర్‌లో అంగరంగ వైభవంగా బీరప్పల జాతర కార్యక్రమంలో పాల్గొన్న రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ అనిత రెడ్డి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీరప్పల దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆమె ఆకాంక్షించారు. గ్రామ ఉపసర్పంచ్ కిషన్ సింగ్ శంకర్పల్లి మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో యువత ఎదగాలి



**చిలుకా నగర్, మార్చి 13 (యదార్థవాది)** యువత స్వయం ఉపాధి పథకాల ద్వారా ఎదిగి ఇతరులకు స్వయం ఉపాధిని కల్పించాలని ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సూచించారు. ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్ పరిధిలో నరసింహారెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు చిన్న కొరియర్స్ నూతన కార్యాలయాన్ని రాగిడి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత స్వయం ఉపాధి ద్వారా ఎదగాలని నూతన కార్యాలయాన్ని నిర్వహిస్తున్న నరసింహారెడ్డి, రాఘవేందర్ రెడ్డి లకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, భాను గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సాయిబాబా, మదన్ గౌడ్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్,విన్ను, శ్రావణ్ కుమార్, నిమ్మ సురేందర్ రెడ్డి, శ్రీనివాస్, నారా మహేష్, ఉప్పల్ డివిజన్ మైనార్టీస్ చైర్మన్ రాజు, వెంకట్, రజనీకర్ రెడ్డి, వినయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి బకాయిలు చెల్లించాలి

**ఖమ్మం ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం**



**వైరా మార్చి 13 (యదార్థవాది)** మున్సిపల్ సిబ్బందికి పెండింగ్ ఏరియర్స్ చెల్లించడంలో వైరా పురపాలక సంఘం కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని వెంటనే సిబ్బందికి రావాల్సిన పెండింగ్ ఏరియర్స్ సోమ్ము వెంటనే చెల్లించాలని అదేవిధంగా కనీస వేతనాలు రూ. 24 వేలుగా పెంచాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు యర్రా బాబు, ఏఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు, సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన గ్రీవెన్స్ నందు వైరా పురపాలక సంఘం సిబ్బందితో కలసి అడిషనల్ కలెక్టర్ మొగిలి స్నేహలత, జాయింట్ కలెక్టర్ రఘునందన్ రావు లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా పురపాలక సంఘం నందు అతికొద్ది వేతనాలు పొందుతూ వెట్టిచాకిరి బానిస భతుకులతో జీవితాలు గడుపుతున్న కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 11వ పీఆర్సీ 2021లో విడుదల చేసింది 2022 జనవరి 6 మరో జీ.ఓ నెం. 4ను మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు 30 శాతం పిట్ మెంట్ చెల్లించాలని 11వ పీఆర్సీ విడుదల అయిన నాటినుండి ఏరియర్స్ రూపంలో చెల్లించాలని ఇచ్చిన ఆదేశాలను గుర్తు చేశారు. అట్టి జీ.ఓ. నెం. 4 అనుసరించి వైరా పురపాలక సంఘం సిబ్బందికి ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఏండ్లు గడచిన సిబ్బంది ఎదురు చూస్తున్నా ఏరియర్స్ సోమ్ము అందక సిబ్బంది గందరగోళానికి గురవుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యానికి రక్షణ పరికరాలు మున్సిపల్ సిబ్బందికి అందించడం లేదని అన్నారు. ఇయస్ఐ గుర్తుంపు కార్డులు ఇవ్వాలని క్యాజువల్ సెలవులు పండగ సెలవులు క్రమం తప్పకుండా అమలు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. పెండింగ్ ఏరియర్స్ సోమ్ము, సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కోపెల మధు, వైరా పురపాలక సంఘం ఏఐటియుసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు పి. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ప్రారంభించిన జ్యోతుల



**గోకవరం మార్చి 13 (యదార్థవాది)** స్థానిక కాకినాడ రోడ్ లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద అన్నా క్యాంటీన్ ప్రారంభించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పేదవారికి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో చంద్రబాబు అన్న క్యాంటీన్ లు నిర్వహిస్తే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని రద్దు చేయడం కూల్చివేయడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్త పరిచారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం అప్పటినుండి పోరాటాలు చేస్తూ అన్నం పెట్టి నిరసనలు తెలియజేయడం చేసిన ఈ ప్రభుత్వం ఎక్కడ స్పందించలేదని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ప్రతి సోమవారం సంతకు సుధీర ప్రాంతాల నుంచి వచ్చే పేదవారి ఆకలి తీర్చాలని ఉద్దేశంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి సోమవారం ఇక్కడ అన్నదానం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలియజేశారు. దీనికి దాతలు కూడా సహకరించడం ఇప్పటికే సంవత్సరానికి సరిపడా అతను సహకారాన్ని అందించడం అన్నదానానికి మానవాళి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో అర్థమవుతుందని కానీ ఈ ముఖ్యమంత్రి కి పేదవారికి అన్నం పెట్టాలని ఆలోచన లేకపోవడం చాలా దారుణమని ఆయన అన్నారు. నవీన్ మాట్లాడుతూ మా నియోజకవర్గంలోని కార్యకర్తలు అందరి సహకారంతో అన్న క్యాంటీన్ ప్రతి సోమవారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మారిశెట్టి భద్రం, చదరం చంటి బాబు, జీను మణిబాబు కొత్త పాండ్రంగి రాంబాబు, కోర్పు సాయి తేజ, పైడిపాల సూరిబాబు పాటశెట్టి మురళీకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, గునిపే భరత్, రేఖ బుల్లి రాజు, పీల మహేష్, వేములకొండ జోగా రావు, కోట సత్యవతి సూరిబాబు, బుర్రి సత్తిబాబు, నేదూరి గణేష్ సాంబత్తుల చంద్రశేఖర్, రాయి సాయి, కురుమల్ల నాగేశ్వరరావు, దేగల సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాపులు



**గోకవరం మార్చి 13 (యదార్థవాది)** గోకవరం మండలం, గోకవరం సంత మార్కెట్లో నిరుపయోగంగా ఉన్న భవనాన్ని తూర్పు కాపు సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాలుగా కేటాయించిన స్థానిక శాసనసభ్యులు జ్యోతుల చంటి బాబుకు గోకవరం వెల్లమ తూర్పు కాపు సంఘ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి, నిధులు కేటాయించి కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు హామీ ఇచ్చారని తెలిపారు. హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబుకు తూర్పు కాపు, వెలమ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోదాడ నుంచి ఎమ్మెల్యే బరిలోకి : జలగం విజ్ఞప్తి



**అనంతగిరి మార్చి 13. (యదార్థవాది)** నేను వ్యక్తిగత పనుల మీద కొద్దిరోజుల కోసం విదేశాలకు రావటం జరిగింది. బి ఆర్ యస్ పార్టీ అవకాశం ఇస్తే కోదాడ అసెంబ్లి నుండి కాని, నల్లగొండ పార్లమెంట్ నుండి పోటి చేయటానికి సిద్ధంగా ఉన్నాను. ప్రజల్లోకి ఇంకా వెల్లాలి అని చాలమంది మిత్రులు సలహా ఇస్తున్నారు.ఇప్పటికే సుమారు 8 సంవత్సరాలు నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తు అటు పార్టి పెద్దలకు, ఇటు అధికారులకు నా పరిదిలో విజ్ఞప్తులు చేస్తు వచ్చాను. విద్యావంతులు అలోచన చేస్తు మా గురించి ఒక్కొక్కరు ఇంకో 10 మందికి తెలిసేలా చెపితే ఇష్యు బేస్డ్ పాలిటిక్స్ విలువ అందరికి తెలుస్తుంది. ప్రజలకు సేవ చేసుకునే భాగ్యం కలుగుతుందని జలగం సుధీర్ పేర్కొన్నారు.

# వరి పంటలను పరిశీలించిన అధికారులు



**నర్సింహుల పేట మార్చి 13 (యదార్థవాది)** మండలంలోని గోల్ బోడుక తండా గ్రామపంచాయతీ శివారులోని వరి పంటలను పరిశీలించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము వరి పొట్ట దశలో ఉన్నందున రైతులు ఎరువులు తప్పకుండా వాడవలెను. ఒక ఎకరానికి 20 కిలోల యూరియా 20 కిలోల పొటాష్ వాడినట్లయితే ఆరోగ్యవంతమైన కంకి రావడానికి ఆస్కారం ఉంటుంది. వరి కంకి దశలో ఉన్నప్పుడు తప్పకుండా కంకి నల్లికి సంబంధించిన పురుగు మందులు పిచికారి చేయాలి. ప్రొఫెనోపాస్ 400 ఎంఎల్ ఒక ఎకరానికి 13-0-45 ఒక ఎకరానికి కేజీ చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి.వరిలో మొగుపురుగు నివారణకుకెల్డన్ 300 గ్రామ్స్ ఒక ఎకరానికి కలిపి పిచికారి చేసుకోవాలి + వేపనూనె 500ఎంఎల్ +13-0-451కేజీ ఎకరానికి కలిపి పిచికారీ చేసుకోవాలి.లేదా కోరాజిన్ 60ఎం ఎల్ ఎకరానికి 200లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.వరిలో అగ్గితెగులు గుర్తించడం జరిగింది.దీని నివారణకు ట్రిసైక్లోజోలు ఒక గ్రామ్ ఒక్క లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి.లేదాఐసోప్రోథయోలిన్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి. రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వీరన్న, రమేష్, మనోజ్, లాలు, లలిత, ఏఈవోలు కరిష్మా, మౌనిక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తితో జీవితంలో ఎదగాలి

**మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



**బాలాపూర్, మార్చ్ 13, (యదార్థవాది) :** క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ సుల్తాన్ పూర్ ఏబీఆర్ఆర్ క్రీడా మైదానంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో నైపుణ్యం కనబర్చిన క్రీడాకారులను ప్రోత్సహించి జాతీయ, అంతర్జాతీయ క్రీడలలో మంచి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. క్రీడా మైదానాలు ఏర్పాటుచేసి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. వారం రోజులపాటు సాగనున్న ఈ టోర్నమెంట్ లో 40 టీమ్ లు పాల్గొంటున్నాయని, మొదటి బహుమతిగా యాభై వేలు జనిగే శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డిలు అందిస్తున్నట్లుగా, రెండవ బహుమతి 25 వేలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జెనిగే భారతమ్మ, బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి , నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, బొర్ర జగన్ రెడ్డి, వంగేటిబ్లక్ష్మారెడ్డి , వెంకట్ రెడ్డి ఎల్లారెడ్డి, జనిగే శ్రీనివాస్ యాదవ్ , పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల ప్రతినిధి బొడ్రాయి

**కన్నుల పండువగా ముత్యాలమ్మ తల్లి పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠ పూజలు చేసిన కోదాడ శాసనసభ్యులకు బొల్లం మల్లయ్య యాదవ్**



**అనంతగిరి మార్చి 13. (యదార్థవాది)** మండల పరిధి లోని కొత్తగోల్ తండాలో కన్నుల పండుగగా సాగుతున్న బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి, పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశ అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. కొత్తగోల్ తండా అబివృద్ధి చెందాలనీ . దేవతా మూర్తుల అశీస్సులు గ్రామం లోని ప్రతీ ఒక్కరిపై వుండాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి రమేష్, సర్పంచ్ బుజ్జి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జ్యోతి రవి నాయక్, సర్పంచుల పోరం అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్, బాలాజీ నాయక్, దుర్గా ప్రసాద్, బీకు నాయక్, బాబూనాయక్, వేణు, చరణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## మాదిగ సంగ్రామ యాత్రతో
# బిజెపి పతనం తప్పదు

**నరసింహుల పేట మార్చి 13 (యదార్థవాది)** మాదిగల సంగ్రామ పాదయాత్ర నరసింహుల పట్టణం నుండి పడమటి గూడ మీదుగా దంతాల పెళ్ళికి వెళుతుంది ఈ పాదయాత్ర ఉద్దేశించి మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుంచి మాదిగలను నమ్మించి మోసం చేస్తున్న బీజేపీని రానున్న రోజుల్లో బిజెపి పార్టీని భూస్థాపితం చేయడానికి మాదిగల సిద్ధంగా ఉన్నారు. తిరుపతిలో వెంకటేశ్వర సాక్షిగా భద్రాచలంలో శ్రీరాముడు సాక్షిగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మేం కట్టుబడి ఉన్నాం అంటూ మోసం చేస్తూ నేటికీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తోంది బిజెపి పార్టీ ఏప్రిల్ 4వ తారీఖున హైదరాబాద్ రాష్ట్ర దిగ్బంధాన్ని విజయవంతం చేయాలని మహబూబాబాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా శాగంటి రమేష్ మాదిగ పిలుపునిచ్చారు. శ్రీపాల్ మాదిగ మిడతపల్లి మహేందర్ కార్యక్రమంలో దురు.పద్మ కోమిరే.మల్లిక.దురు ఎల్లమ్మ.వెంకట్టమ్మ.ఎర్ర. సొమ్మమ్మ ధర్మారపు భారతి. దురు. యకమ్మ. దురు. మల్లమ్మ. కొమిరే.ఎల్లమ్మ.దురు.మహేశ్వరి. తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద బాధితుడిని పరామర్శించిన సీతంశెట్టి



**గోకవరం మార్చి 13 (యదార్థవాది)** జర్నలిస్టు సంఘం నేత కుమారుడు ఉమా శంకర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలిసిన రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే సీతంశెట్టి వెంకటేశ్వరరావు, శీతంశెట్టి సీతారామ వెంకటరత్తి రెడ్డి ఆయనను పరామర్శించారు. ప్రమాదం జరిగిన సంఘటన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్య రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అందరూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు జివిస్ నగేష్ , మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, తైలం గంగాధర్ రావు, జొన్నల నాని, మాజీ ఎంపిటిసి ముచ్చు వీర వెంకట సత్యనారాయణ ఈరేటి బ్రహ్మజీ, మాజీ నీటి సంఘం అధ్యక్షులు కీర్తి గంగరాజు, రాచ శ్రీనివాసరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గృహనిర్బంధం అప్రజాస్వామికం



**గోకవరం మార్చి 13 (యదార్థవాది)** ప్రజా స్వేచ్ఛను హరిస్తూ గృహనిర్బంధన చేయడం అప్రజా స్వామికి మని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండ శ్రీను అన్నారు. వైఎస్ఆర్ పార్టీ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఒక నియంత పరిపాలన సాగుతున్నట్టుగా ఉన్నది అని శ్రీను అన్నారు. ఎందుకంటే భారత దేశంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రతి పౌరుడుకు తమ నిరసన తెలిపే హక్కు ఉన్నదని మరిచి రాజ్యాంగ స్ఫూర్తి విరుద్ధంగా పరిపాలన సాగిస్తున్నారు. ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ప్రభుత్వ ఆస్తులు అన్ని కార్పొరేటర్ దిగజం అదా నీకు దోచి పెడుతూ ఉంటే దానికి నిరసనగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఆ నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవరు వెళ్లకుండా ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవడం ప్రజా స్వేచ్ఛను ప్రజల హక్కులను కాలరాస్తుందని రాజ్యాంగ స్ఫూర్తికి దీనికి విరుద్ధంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ కొండా శ్రీను అన్నారు.

## దివ్యాంగుల మధ్య జన్మదిన వేడుకలు



**గోకవరం మార్చి 13 (యదార్థవాది)** గోకవరంలోని భవిత దివ్యాంగుల స్కూల్లో మహా న్యూస్ రిపోర్టర్ బత్తుల టింకు దంపతుల చిన పాప తనిష్క పుట్టినరోజు సందర్భంగా స్కూల్లో ఉన్న చిన్నారులకు భోజనాలు ఏర్పాటు చేసి పెన్నులు టవల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ టీచర్స్ ఏస్తేర్ రాణి మనీ టీచర్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సర్వ శిక్ష ద్వారా నడపబడుతున్న భవిత సెంటర్ నందు సుమారు 21 మంది విద్యార్థులకు ప్రత్యేకమైన భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ ఇలాంటి సందర్భాల్లో విద్యార్థులకు ఏ విధంగా అయినా సహకరించవచ్చని సూచించారు.

## రామచందర్ కు నివాళులు



**నరసింహుల పేట మార్చి 13 (యదార్థవాది)** నరసింహుల పేట మండలం జయపురం గ్రామంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మందుల యాకూబ్ తండ్రి రామచందర్ అనారోగ్యపరంగా మృతి చెందగా వారి పార్థివ దేహం పైకెవిపిఎస్,మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గుణగంటి మోహన్ మందుల మహేందర్, కురంది సురేష్ పూల మాలలు వేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం నరసింహులపేట ఉప సర్పంచ్ కర్ల నాగన్న, సిహెచ్ శ్రీనివాస్, గణేష్, మధు, యాకయ్య తదితరులు ఉన్నారు.

## బాధితులను పరామర్శించిన టీడీపీ



**పెబ్బేరు మార్చ్ 13 (యదార్థవాది)** ఇటీవల పెబ్బేరు మండలం చెలిమిళ్ల,జానంపేట గ్రామాలకు చెందిన టిడిపీ కార్యకర్తలు గోపి వెంకటయ్య (35)వీరపాగ రాములు 22 మృతి చెందగా ఉమ్మడి పెబ్బేరు మండల టీడీపీ నాయకులు బాధిత కుటుంబాలను పరామర్శించి దశదినకర్మలో పాల్గొన్నారు.సోమవారం వారి ఇంటికి వెళ్లి మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు 5వేల ఆర్థిక సాయాన్ని ఇరు కుటుంబాలకు అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని,అధైర్య పడవద్దని టీడీపీ నేతలు భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజశేఖర్, మండల అధ్యక్షుడు గోల్డ్ బాలస్వామి,శ్రీ రంగాపురం మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు సీతా రామన్ గౌడ్,కురుమూర్తి,కురుమూర్తి నాయుడు,వడ్డే తిరుపతయ్య, బైండ్ల బాలపిరు,వెంకటేష్, అఖిల్,ఆంజనేయులు,రాజు,నవీన్,తెలుగు శాంతయ్య,నాగరాజు, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.